ప్రజాశక్తి
మంగళవారం 22 ఏప్రిల్ 2025 8 పేజీలు
ప్రకాశం బాపట్ల

● శాంతియుత ర్యాలీ

వక్ఫ్ సవరణ చట్టం బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మైనార్టీ నాయకులు ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో యర్రగొండ పాలెం పట్టణంలో సోమవారం భారీస్థాయిలో శాంతియుత ర్యాలీ చేపట్టారు. ర్యాలీని ఉద్దేశించి ముస్లిం మత పెద్ద మౌలానా మహమ్మద్ హిదయతుల్లా మాట్లాడారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌లలో వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మౌలానా మహమ్మద్ ఖాసీం, మౌలానా జుబేర్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, మండల కోఆప్షన్ సభ్యుడు సాదిక్ పాల్గొన్నారు.

- ప్రజాశక్తి, యర్రగొండపాలెం

● వైభవంగా రథోత్సవం

మార్కాపురంలో శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి రథోత్సవం సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. రథోత్సవాన్ని తిలకించేందుకు వేలాదిగా జనం తరలిరావడంతో మార్కాపురం పట్టణంలోని ప్రధాన వీధులన్నీ జనంతో కిక్కిరిశాయి.

2లో ▶

పొగాకు వ్యాపారుల
సిండికేట్

- నెల రోజులుగా సీలింగ్ ధర రూ.280 మాత్రమే..
- మంత్రులు జోక్యం చేసుకుంటేనే రైతులకు భరోసా

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఒక వైపు మిర్చి, శనగ రైతులు గిట్టుబాటు ధరల్లేక ఆందోళన చేస్తున్నారు. కోల్డ్‌స్టోరేజీల్లో నిల్వలు పేరుకుపోయాయి. వాటికి ఇప్పటికీ పరిష్కారం చూపలేదు. ఇప్పుడు తెరపైకి పొగాకు వచ్చింది. నెలరోజులుగా వేలంలో పురోగతి లేదు. రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదు. దీంతో పొగాకు రైతులు కూడా రోడ్డెక్కే పరిస్థితి వచ్చింది. కారణం వ్యాపారులు సిండికేట్‌గా మారారు. సీలింగ్ ధర అమలు చేస్తున్నారు. పేరుకే వేలం నడుస్తోంది. నెల రోజులుగా గరిష్ట ధర రూ.280 మాత్రమే ఇస్తున్నారు. వేలం అంటే ధరల్లో తేడా ఉండాలి. అన్ని వేలం కేంద్రాల్లో ఇదే ధర. దీన్ని వేలం ఎలా అంటారో ఆలోచించాలి. వేలం అంటే ఒక్కో చోట ఒక్కో ధర ఉండాలి. ప్రతి బేడుకూ ధరలో తేడా ఉండాలి. అలా లేదు. అంటే వ్యాపారులు ముందుగానే నిర్ణయించు కున్న ధరను అన్ని కేంద్రాల్లో అమలు చేస్తున్నారు. ఎవరి అవసరమైన పంటను వాళ్లు కొంటారు. ధరలో మాత్రం పెరుగుదల ఉండదు. ఇదే సిండికేట్ మాయా జాలం. మరో వైపు కనిష్ట ధరలు కూడా తగ్గుతున్నాయి. సగటు ధరలు కొద్దిరోజులు గడిస్తే మరింత దిగ జారనున్నాయి. గతేడాది పొగాకు మంచి ధర పలికింది. ఈ ఏడాది కూడా అదే ఆశించారు. మరో వైపు పొగాకు బోర్డు కూడా బ్యారన్‌కు 15 శాతం పంటను అధికంగా పండించాలని సూచించింది. దీంతో రైతులు సాగు కొంత పెంచారు. అయితే అకాల వర్షాలకు తోటలు దెబ్బతిన్నాయి. రెండు, మూడు సార్లు నాట్లు వేశారు. పెట్టుబడి కూడా అదనంగా పెట్టారు. అయితే 30 శాతం దిగుబడి కూడా తగ్గిందని రైతులు అంచనా. ఇప్పుడు ధరలు తగ్గించడానికి వ్యాపారులు ఎంచుకున్న మార్గం.. ప్రపంచంలో పొగాకు ఎక్కువగా పండిందని ప్రచారం చేస్తున్నారు. ఎగుమతులపై ప్రభావం ఉంటుందని భావిస్తున్నారు. అయితే ఏ దేశంలో అదనంగా పొగాకు పండిందనేదీ స్పష్టత లేదు. మరో వైపు ▶ 2లో

గడియార స్తంభం తొలగించొద్దు..
కలెక్టర్‌కు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి వినతి

కలెక్టర్‌కు అర్జీ ఇస్తున్న ఎమ్మెల్యే బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

దర్శి పట్టణానికి 23 సంవత్సరాల నుండి చిహ్నంగా ఉన్న గడియార స్తంభంను తొలగించవద్దని దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఒంగోలులో కలెక్టర్ తమీమ్‌అన్సారియాకు సోమవారం వినతిపత్రం అందజేశారు. దర్శిలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 2001లో గడియార స్తంభం ఏర్పాటు చేశారని చెప్పారు. దానిని తొలగించవద్దని కోరారు.

ప్రజా సమస్యల
సత్వర పరిష్కారమే లక్ష్యం

- పలు సమస్యలపై వెల్లువెత్తిన అర్జీలు
- అర్జీదారులతో కిక్కిరిసిపోయిన చీరాల మున్సిపల్ కార్యాలయం
- అర్జీలు స్వీకరించిన కలెక్టర్ వెంకటమురళి, ఎమ్మెల్యే కొండయ్య

కలెక్టర్, ఎమ్మెల్యేకు సమస్యలు విన్నవిస్తున్న ప్రజలు

ప్రజాశక్తి-చీరాల

ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా నియోజకవర్గ స్థాయిలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్నీ నిర్వహిస్తున్నామని కలెక్టర్ జె.వెంకటమురళి అన్నారు. సోమవారం చీరాల మున్సిపల్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టర్ జె.వెంకటమురళి చీరాల శాసన సభ్యులు ఎంఎం.కొండయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజాసమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో గిరిజన ప్రజలు విభిన్న ప్రతిభావంతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రతి మూడో శుక్రవారం ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాలేని గిరిజన ప్రజలు, మహిళలు, విభిన్న ప్రతిభావంతుల కోసం నియోజకవర్గ స్థాయిలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. చీరాల నియోజకవర్గంలో భూములకు సంబంధించి, ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణాలు, పెన్షన్లు, పోలీస్ శాఖకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా వచ్చాయని అన్నారు. ఓడరేవు పంచాయతీ సిద్ధార్ కాలనీలో నిలిచిపోయిన గృహ నిర్మాణాలను ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని పూర్తి చేయాలని ప్రజలు కోరారని చెప్పారు. గృహ నిర్మాణ శాఖ అధికారులను పరిశీలించి రెండు రోజుల్లో నివేదికలు ఇవ్వాల్సిందిగా అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.

చీరాల శాసనసభ్యులు ఎంఎం కొండయ్య మాట్లాడుతూ చీరాల నియోజకవర్గ కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ▶ 2లో

అంబులెన్సులను ప్రారంభిస్తున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా

బిఎల్ఎస్ అంబులెన్సులు ప్రారంభం
వైద్య, ఆరోగ్య శాఖకు అప్పగించిన కలెక్టర్ తమీమ్‌అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇంటర్‌రైజ్ సంస్థ వారు సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు అందజేసిన 5 బిఎల్ఎస్ అంబులెన్సులను కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సోమవారం ప్రారంభించి.. వైద్య, ఆరోగ్య శాఖకు అప్పగించడం జరిగింది. ఈ అంబులెన్సులు సింహపురి ఎక్స్‌ప్రెస్‌వే లిమిటెడ్, టంగుటూరు టోల్ ప్లాజా, జాతీయ రహదారి–16 వారి సిఎస్ఆర్ మద్దతుతో అందించబడ్డాయి. కార్యక్రమంలో ఎన్‌హెచ్ఎఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.విద్యాసాగర్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస నాయక్, డాక్టర్ సూరిబాబు, ఎస్ఇఎల్ తరఫున ప్రాజెక్ట్ హెడ్ కే.శివకుమార్, టీమ్ లీడర్ సురేశ్‌బాబు, సింహపురి సిఎస్ఆర్ కోఆర్డినేటర్ డండా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పొగాకు వ్యాపారుల సిండికేట్

(మొదటిపేజీ తరువాయి)

కర్ణాటకలోనూ 90 మిలియన్ కిలోలు మాత్రమే పండింది. అక్కడ కూడా పెరుగుదల లేదు. రాష్ట్రంలోనూ ఈ ఏడాది 140 మిలియన్ కిలోలకు అనుమతి ఇచ్చారు. ఈ మేరకు దిగుబడి కూడా వస్తుందా? లేదా? అన్నదీ సంశయనంగా మారింది. ఈ పరిస్థితుల్లో ధరలు ఆశాజనకంగా ఉంటాయని భావించిన రైతులకు నిరాశే మిగిలింది. నాణ్యమైన పొగాకు పరిస్థితే ఇలా ఉంటే రానురానూ మీడియం, లోగ్రేడులు వస్తే ఎలా అన్నదే ఆందోళనగా మారింది. వీటికి ధర మరింత తగ్గిస్తున్నారని చెబుతున్నారు. వేలంలో ప్రభుత్వ రంగ సంస్థలు వస్తే తప్ప మార్గం లేదని రైతులు అంటున్నారు. ఇక మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా వీరాంజనేయస్వామి స్పందించాలని రైతులు కోరుతున్నారు. కనీసం బోర్డు అధికారులు వ్యాపారులతో సమావేశం నిర్వహించి.. వేలం సజావుగా సాగేలా చూడాలంటున్నారు. గతేడాది వేలం చివర్లో వెల్లంపల్లి కేంద్రాన్ని మంత్రి గొట్టిపాటి సందర్శించారు. వేలం తీరును పరిశీలించారు. అప్పట్లో మంచి ధరలే ఇచ్చారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. బుధవారంనాడు డిఆర్‌సీ జరగనుంది. ఈ సందర్భంగానైనా వేలంపై దృష్టి పెట్టాలని రైతులు కోరుతున్నారు. ఇక అన్ని రాజకీయ పార్టీలు, రైతుసంఘాలు వేలంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒంగోలులోని వేలం కేంద్రాన్ని సోమవారం నాడు వైసిపి నాయకులు సందర్శించారు. వేలం తీరును పరిశీలించారు. ప్రపంచంలో పొగాకు ఎక్కువగా పండిందని వ్యాపారులు చెప్పే మాటలు వాస్తవానికి దగ్గరగా లేవని వైసిపి ఒంగోలు ఇన్‌ఛార్జి చుండూరి రవిబాబు ఆరోపించారు. రైతులను ఆదుకునేందకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.

సత్వర పరిష్కారమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. చీరాల నియోజకవర్గంలో ఖాళీ భూములను గుర్తించి పేద ప్రజలకు ఇంటిని స్థలాలు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధమాధవి, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, చీరాల తహశీల్దార్ గోపికష్ణ, వేటపాలెం తహశీల్దార్ పార్వతి పాల్గొన్నారు.

స్థలం సరిపోక అర్జీదారుల అవస్థలు

చీరాలలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అర్జీదారులు వారివారి సమస్యలపై అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ నేపథ్యంలో అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని మున్సిపల్ కార్యాలయంలో ఉన్న కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ గదిలో ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ఆ గదిలో పలు శాఖల అధికారులే అంతంత మాత్రంగా కూర్చున్న పరిస్థితి ఉండగా మరికొంత మంది అధికారులు కూర్చోవడానికి స్థలం కూడా లేక బయటకు లోపలికి తిరిగే పరిస్థితులు కనిపించాయి. దీనికితోడు వేసవి కాలం కావటంతో ఉక్కపోతతోనే అర్జీదారులు గంటల తరబడి క్యూలైన్ లో ఉండి అర్జీలను అధికారులకు అందజేశారు. ఈ నేపథ్యంలో అర్జీదారులు వారి అర్జీలను అందించే వేదిక స్థలం సరిపోక కాస్త ఇబ్బంది పడినప్పటికీ జిల్లా స్థాయిలో అధికార యంత్రాంగం చీరాలకు రావడంతో ప్రజా సమస్య పరిష్కార వేదికను ఉపయోగించుకున్నారు.

గ్రంథాలయ పన్ను చెల్లించాలి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల: మండలంలోని పెద్దదోర్నాల, చిన్న గుడిపాడు, వై చెర్లోపల్లి గ్రామాల్లోని గ్రంథాలయ పన్ను చెల్లించాలని ఆ మూడు పంచాయతీలకు పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న నలగాటి శివకోటేశ్వరరావును కలిసి గ్రంథపాలకుడు డి వెంకట సుబ్బారెడ్డి కోరారు. సానుకూలంగా స్పందించిన శివ కోటేశ్వరరావు ఈనెలాఖరు లోపు గ్రంథాలయ పన్ను చెల్లిస్తానని హామీ ఇచ్చారు. బీడీసీఎల్ నిర్వాహకులు వి శేషిరెడ్డి, జె శ్రీనివాసులు, బి ఆదిలక్ష్మి, ఎల్ శివ మంజుల దేవి తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా... చెన్నకేశవుని రథోత్సవం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలో శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా సోమవారం సాయంత్రం రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆకర్షణీయంగా అలంకరించిన రథంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి కనువిందు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు, ఇతర పండితుల వేద మంత్రాలతో ఉత్సవ విగ్రహాలను రథంపై ఉంచారు. రథం బజారు నుంచి మొదలుకుని నాలుగు మాడ వీధుల్లో ఈ ఉత్సవం జనసందోహం మధ్య సాగింది. రథోత్సవాన్ని తిలకించేందుకు వేలాదిగా జనం తరలిరావడంతో మార్కారం పట్టణంలోని ప్రధాన వీధులన్నీ జనంతో కిక్కిరిశాయి. ఈ వేడుకల్లో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే

దేదీప్యమానంగా వెలిగిపోతున్న మార్కాపురం పట్టణం

కందుల నారాయణరెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావులతో పాటు మాజీ ఎమ్మెల్యేలు అన్నా వెంకటరాంబాబు, జంకె వెంకటరెడ్డి, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట్ త్రివినాగ్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి

బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు కందుల, దామచర్ల

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. మార్కాపురం డివిజన్‌లోని పోలీస్ అధికారులు, సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు. మార్కాపురం డిఎస్‌పి డాక్టర్ యు నాగరాజు సారధ్యంలో మార్కాపురం సిఐ పి సుబ్బారావు పర్యవేక్షణలో మార్కాపురం పట్టణ ఎస్‌ఐలు ఎం సైదుబాబు, డాక్టర్ ఎం రాజమోహన్‌రావు బందోబస్తు నిర్వహించారు.

ఆళ్ల సుబ్బమ్మ ఆంజనేయరెడ్డి సన్మానసభ

ప్రజాశక్తి-త్రిపురాంతకం

సోమవారం ఆళ్ల సుబ్బమ్మ ఎంపిపిగా పదవి చేపట్టిన సందర్భంగా సన్మాన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా దివంగత రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం భారీ ర్యాలీగా కార్యకర్తలతో ఎంపీడీఓ కార్యాలయం దగ్గరలోని సభ వేదిక వరకు వైసిపి క్యాడర్‌తో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సన్మాన సభకు యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ సభాధ్యక్షునిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మూడు జిల్లాల కన్వీనర్ కారుమూరి నాగేశ్వరావు, వైసిపి జిల్లా అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ యర్రగొండపాలెం నియోజకవర్గం ఎప్పటికీ వైసీపీకి కంచుకోటగానే ఉంటుందని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల కాలంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించారన్నారు. అధికార పార్టీ నాయకులు ఎన్నో కుట్రలు, కుతంత్రాలు చేసినా వాటిని తిప్పికొట్టి త్రిపురాంతకం ఎంపిపి ఎన్నికలో వైసీపీకి విజయాన్ని అందించిన విషయంలో ఎంఎల్ఏ తాటిపర్తి చంద్రశేఖర్ కీలక భామిక పోషించిన

ఎంపిపిగా బాధ్యతలు స్వీకరించిన ఆళ్ల సుబ్బమ్మ

విషయాన్ని పలువురు వక్తలు కొనియాడారు. ఈ విజయానికి సహకరించిన ఎంపిటిసి సభ్యులను, మరి ముఖ్యంగా ఈ ఎంపిపి ఎన్నికల్లో ఊహించని ఘన విజయం అందించిన త్రిపురాంతకం-2 ఎంపిటిసి మాలపాటి సృజనను, మేడపి ఎంపిటిసి కృష్ణను పలువురు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఐదు మండలాల ఎంపిపిలు, పార్టీ కన్వీనర్లు, నాయకులు, సర్పంచ్‌లు, సర్పంచ్ సంఘం అధ్యక్షులు శేషం రంగబాబు నాయుడు, దువ్వలి మాజీ సర్పంచ్ మురారి గాలెయ్య, గొలమారి బాలకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆర్‌టిసి బస్సులు ప్రారంభం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం ఎపిఎస్‌ఆర్‌టిసి డిపోకు అల్ట్రా డీలక్స్ బస్సులు 2, ఎక్స్‌ప్రెస్ బస్సులు 2 బస్సులు మంజూరయ్యాయి. ఆ బస్సులను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్వయంగా బస్సును నడిపి ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎఎస్ నరసింహులు, టిడిపి నాయకులు పఠాన్ హుస్సేన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు నడుపుతున్న ఎమ్మెల్యే 'కందుల'

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-రాచర్ల

గ్రామాల్లో తాగునీరు సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి రాచర్ల మండల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ నీటి సరఫరా అధికారులతో సోమవారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో తాగునీటి సమస్య ఏర్పడే ప్రాంతాలను గుర్తించి వెంటనే ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. మరమ్మతులకు గురవుతున్న మోటర్లను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రజలు తాగునీటి సమస్యకు గురికాకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాచర్ల ఎంపీడీవో వెంకటరామిరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నవకిషోర్, రాచర్ల ఆర్‌డబ్ల్యూఎస్ ఏఇ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి సమీక్ష

పదవ తరగతి ఒరిజినల్ మార్కులిస్టు పోయినది.

ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం, గ్రామం అంబేద్కర్ కాలనికి చెందిన నన్నం చందు తండ్రి రాముకు చెందిన పదవ తరగతి ఒరిజినల్ మార్క్ లిస్ట్ 08-02-2025 అద్దంకి నుండి హైదరాబాదు వెళుతున్న బస్సులో బ్యాగ్ మిస్సయింది. ఆబ్యాగ్‌లోనా ఒరిజినల్ పదవ తరగతి మార్కు లిస్ట్ ఉన్నది. కావున ఎవరికైనా దొరికినచో ఈక్రింది అడ్రస్‌కు తెలియ జేయవలెను.

నన్నం చందు తండ్రి రాము
ముండ్లమూరు (మండలం) (గ్రామం)
ప్రకాశం జిల్లా
సెల్:6300541174

మహారాజశ్రీ గౌ॥ మొదటి అదనపు చీఫ్ జుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు వారు విజయవాడ
D.V.C.No. 446/2023

Between:
1. గజ్జల నాగసంధ్య ...పిటీషనర్
మరియు
1. సంగటి సుధాకర్ రెడ్డి
2. సంగటి కోటమ్మ ...రెస్పాండెంట్స్

టు:
సంగటి కోటమ్మ,
భర్త: బాల కోటిరెడ్డి,
గృహిణి, వయస్సు 50 సం.లు,
నివాసము: వెన్నెల రెస్టారెంట్ వద్ద, మర్రిచెట్లపాలెం గ్రామము, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా. ...రెస్పాండెంట్ నెం. 2

పై నెంబరు దావాలో మీరు రెండవ ప్రతివాదులై ఉన్నారు. పై కేసులో మీ హాజరు నిమిత్తము మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనని కారణముగా శ్రీ కోర్టు వారి ఆజ్ఞల మేరకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలుపునది ఏమనగా పై నెంబరు దావాలో పై కోర్టు వారి ఎదుట **దీ. 08-05-2025వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10-30 ని॥లకు** వాయిదాకు ప్రత్యక్షముగా గాని, లేదా నాయ్యవాది గారి ద్వారా గాని హాజరు కావలెనని అట్లు కాని యెడల దావా మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియచేయటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

షేక్. బాజీ
విజయవాడ న్యాయవాది,
తేది:21-04-2025 వించిపేట, విజయవాడ
సెల్ నెం: 83411 39575

దావా సమను
(సి.పి.సి. ఆర్డర్ 5 రూలు 1మరియు 5)
మహారాజశ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం.249/2023

జమిలి శ్రీనివాసరావు .. వాది
వర్సెస్
ఆరేటి వెంకటరావు .... ప్రతివాది

టు
ఆరేటి వెంకటరావు,
తండ్రి చిన ముసలయ్య
ఆర్/ఓ. టీచర్స్ కాలనీ,
దరిశి టౌన్, మరియు మండలం
ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది దావా పరిహారం నిమిత్తం మీపై కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసి యున్నారు. ఇందు విషయమై మీకు పలుమార్లు దావా సమన్లు పంపగా అవి మీకు ముట్టని కారణం చేత ఈపేపరు దావా సమను ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా తేదీ:29-04-2025 ఉదయం 10.30 ని.లకు పై కోర్టు లో మీరు స్వయంగా గానీ లేదా అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియజేసు కొనవలసింది. లేనియెడల మీ పరోక్షమందు దావా విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది: 29-04-2025

ఇట్లు
గడ్డి శ్రీనివాసులు
వాది తరపు న్యాయవాది
దర్శి, ప్రకాశం జిల్లా.

CHANGE OF NAME

I. **KORRAPATI MADHUSUDHANA RAO** F/o **KORAPATI HARSHA PALLAVI** (Old Name) Resident of D.No. 58-1-234, 4F/7 Merridian Towers, Beside Subramanya Swamy Temple, Satya Nagar NAD X Road, Visakhapatnam, Andhra Pradesh, 530009, India,That my daughter name was changed to **KORRAPATI HRUCHIKA SANDHYA** (New Name), Hereafter my daughter name is known as **KORRAPATI HRUCHIKA SANDHYA** (New Name).

వాట్సప్ గవర్నెన్స్‌పై అవగాహన కల్పించండి

అధికారులకు కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఈ నెల 15వ తేదీ నుంచి జరగనున్న రాష్ట్ర ప్రభుత్వం 'మన మిత్ర' పేరుతో ప్రవేశ పెట్టిన వాట్సప్ గవర్నెన్స్, శక్తి యాప్ అవగాహన కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో పటిష్టంగా జరిగేలా మునిసిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు ప్రత్యేక దష్టి సారించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో అవగాహన కార్యక్రమాలు, జాతీయ ఉపాధి హామీ పథకం అమలు, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ సర్వీసెస్, మిస్సింగ్ సిటిజన్స్ మ్యాపింగ్, గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య ఏర్పాట్లు వంటి అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, మునిసిపల్ కమి షనర్లు, ఎంపిడిఓలు, ఏపీవోలతో వీడియో

మాట్లాడుతున్న ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 'మన మిత్ర' పేరుతో ప్రవేశ పెట్టిన వాట్సప్ గవర్నెన్స్, శక్తి యాప్ అవగాహన కార్యక్రమాలు ఈ నెల 15 నుంచి సచివాలయాల పరిధిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవగాహన ప్రక్రియ క్షేత్ర స్థాయిలో పటిష్టంగా అమలు చేయడం, ప్రభుత్వం రుపొందించిన బ్రోచర్‌ను ప్రజలకు అందచేయడంతో పాటు వారి మొబైల్ ఫోన్‌లో సంబంధిత యాప్‌లు డౌన్లోడ్ చేయాలన్నారు. ఈ అవగాహన ప్రక్రియ ఈ నెల 25వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో నిర్దేశించిన లక్ష్యం మేరకు పని దినాలు కల్పించేలా క్షేత్ర స్థాయిలో ఎంపిడిఓలు, ఎపిఓలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆదివారం జిల్లాలో పిడుగుపాటు వలన ఇద్దరు విద్యార్థులు మరణించడం భాదకరమని, వర్షాకాలంలో ముఖ్యంగా మెరుపులు, పిడుగులు పడే అవకాశం వున్న సమయంలో ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలన్న విషయాన్ని క్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వీడియో సమావేశంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డ్వామా పిడి జోసఫ్ కుమార్, డిపిఓ వెంకటనాయుడు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ శ్రీ బాల శంకర రావు పాల్గొనగా, క్షేత్రస్థాయి నుంచి మునిసిపల్ కమీషనర్లు, డిఎల్.డి.ఓలు, ఎంపిడిఓలు, ఈఓపిఆర్డిలు, ఎపిఓలు పాల్గొన్నారు.

లేఅవుట్ల క్రమబద్ధీకరణలో నిబంధనలు పాటించాలి

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

లే అవుట్ల క్రమబద్ధీకరణలో నిబంధనలు పాటించాలని బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీక్షణ సమావేశ మందిరంలో బాపట్ల మున్సిపాలిటీ మరియు బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోని అక్రమ లే అవుట్‌లపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజేష్ బాబు పాల్గొన్నారు. 2019 నుంచి మున్సిపాలిటీ మరియు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని అక్రమ లే అవుట్లను గుర్తించి వివరాలు తెలపాలని ప్రభుత్వం ఆదేశించిందని దానికి సంబంధించి మున్సిపాలిటీ, బావుడా పరిధిలోని తొమ్మిది మండలాలలో మొత్తం 183 లేఅవుట్లను గుర్తించి వాటి వివరాలను డిటిసిపికి పంపించడం జరిగిందని, వివరాలను పత్రికలలో ప్రచురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. అందులో 86 లే అవుట్లను 22ఎ కింద గుర్తించి రిజిస్ట్రేషన్ కాకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌కు పంపామని మిగిలిన లే అవుట్లను సబ్ డివిజన్లుగా చేసి పంపాలని వాటిని తిప్పి పంపారని వారు కలెక్టర్‌కు వివరించారు. 183 లేఅవుట్ల క్రమబద్ధీకరణకు సాధ్యాసాధ్యాలపై జిల్లా కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. కొత్త లేఅవుట్ల అనుమతులకు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి నిబంధనల మేరకు అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ల్యాండ్ కన్వర్షన్‌కు, ఇంటి నిర్మాణాలకు సంబంధించి మునిసిపాలిటీ, బావుడా, పంచాయతీ పరిధిలోని నిబంధనలను ప్రజలకు అర్ధమయ్యే విధంగా తయారు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. లేఅవుట్ల క్రమబద్ధీకరణ ఆలస్యం అవుతుందని, తద్వారా ప్రభుత్వానికి వచ్చే రాబడి తగ్గుతుందని, బాపట్ల అభివద్ధికి ఆటంకం కలుగుతుందని, వాటిని వీలైనంత త్వరలో నిబంధనల మేరకు క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి గంగాధర్ గౌడ్, డీపీవో ప్రభాకర్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, బావుడా ప్లానింగ్ అధికారి షేక్ ఖలీషా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి

శివాలయంలో హుండీ దొంగతనం

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలోని పి.నాయుడుపాలెం గ్రామం శివారులోని వెంకటేశ్వర స్వామి ఆలయం పరిధిలోని శివాలయంలో హుండీని గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. పోలీసులు చెప్పిన వివరాలు ప్రకారం.. ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దేవాలయంలో ప్రవేశించి హుండీతో సహా పెట్టెను ఎత్తుకుని వెళ్లారు. సోమవారం చీమకుర్తి సీఐ ఎం సుబ్బారావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీమ్‌ను రప్పించి వేలిముద్రలు సేకరించారు. ఈ నేపథ్యంలో హుండీని ఎత్తుకెళ్లిన దొంగను పోలీసులు గుర్తించినట్టు తెలిసింది. అతని కోసం గాలింపు ప్రారంభించారు.

'సూపర్ సిక్స్' అమలులో ప్రభుత్వం విఫలం

కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు పూర్తయినా, ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని సిపిఐ (ఎమ్.ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు విమర్శించారు. సిపిఐ(ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ విడము ప్రకాశం జిల్లా కమిటీ ఒంగోలు కలెక్టరు కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించింది. కార్యక్రమంలో పిఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి బి.పద్మ, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్ రాజశేఖర్, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ మోహన్ మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకుండా కాలం వెల్లబుచ్చే వైనాన్ని అరుణోదయ కళాకారులు దశ్యమాలిక ద్వారా కళ్ళకు కట్టినట్లు చూపించారు.

ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శన

ఇది ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ధర్నా కార్యక్రమానికి సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కె.నాంచార్లు అధ్యక్షత వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పిఓ డబ్ల్యు రాష్ట్ర కోశాధికారి ఎస్ భారతి, రాష్ట్ర నాయకులు వై. జానకి, జిల్లా కార్యదర్శి వి. మంజుల పాల్గొన్నారు.

డీఎస్సీ అభ్యర్థుల వయోపరిమితి పెంచాలి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

డిఎస్సీ అభ్యర్థులకు వయోపరిమితి 47 ఏళ్లకు పెంచాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేసింది. సోమవారం కలెక్టరేట్ వద్ద వయోపరిమితి కోల్పోయిన అభ్యర్థులతో డివైఎఫ్ఐ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా డైఫి జిల్లా కార్యదర్శి కె ఎఫ్ బాబు మాట్లాడుతూ డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. అయితే ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ నోటిఫికేషన్‌లో వయోపరిమితి 44 ఉన్నదానిని 47 సంవత్సరాలకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2018 డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన నాటి నుండి ఏడు సంవత్సరాలు అవుతుందని, గత

ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

ప్రభుత్వం ఎన్నికల ముందు డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఎన్నికల కారణంగా ఆ నోటిఫికేషన్ అర్ధంతరంగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. 2018 డీఎస్సీలో ఒకటి లేదా రెండు మార్కులతో క్వాలిఫై కాని అభ్యర్థులు నేటికీ వయోభారం పెరిగిన కారణంగా డీఎస్సీ నోటిఫికేషన్ కు అర్హత కోల్పోతారని పేర్కొన్నారు. డీఎస్సీ వయోపరిమితి పెరిగిన అభ్యర్థుల పట్ల సానుకూలంగా స్పందించి వారికి 44 సంవత్సరాల వయోపరిమితిని 47కు పెంచాలని కోరారు. గతంలో అభ్యర్థులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్‌లకు వినతిపత్రాలు ఇచ్చినట్లు గుర్తు చేసారు. అర్జీలు ఇచ్చిన క్రమంలో వారు వయోపరిమితి పరిశీలన చేసి పెంచుతామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వయోపరిమితిని పెంచాలని కోరారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాల కృష్ణకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో వయోపరిమితిని కోల్పోయిన అభ్యర్థులు మన్నం వెంకటరావు, పి.సుబ్బారావు, టీ.సరోజని, వై.రామారావు తదితరులు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న సిఐ హాజరత్తయ్య

గంజాయి తరలిస్తున్న నలుగురు అరెస్టు

10 లక్షల విలువైన సొత్తు స్వాధీనం

వివరాలు వెల్లడించిన సిఐ హాజరత్తయ్య

ప్రజాశక్తి-శింగరాయకొండ

గంజాయి తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.10 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు శింగరాయకొండ సిఐ సిహెచ్ హజరత్తయ్య తెలిపారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిఐ వివరాలను వెల్లడించారు. ఒంగోలు మండలం పేర్లమెట్ట గ్రామానికి చెందిన చిట్టితోటి మధుబాబు, బాపట్ల జిల్లా బల్లికురవ మండలం కొమ్మినేని వారిపల్లి గ్రామానికి చెందిన రాకూరి దుర్గారావు, తెలంగాణ రాష్ట్రంలోని భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని యాదగిరిపల్లికి చెందిన అంతర్జాతీయ దొంగ పత్తి రవికుమార్, శింగరాయకొండకు చెందిన కుంచాల గురవమ్మ శింగరాయకొండలోని గుజ్జల యలమందారెడ్డిని అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుల వద్ద నాలుగున్నర కిలోల గంజాయి, బంగారం, వెండి ఇత్తడి వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వాటి విలువ రూ.10 లక్షలు ఉంటుందన్నారు. నిందితులపై ప్రకాశం జిల్లాలో 11 పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నట్లు తెలిపారు. ఎస్‌పి ఎఆర్. దామోదర్, ఒంగోలు డిఎస్‌పి రాయపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఒంగోలు సిసిఎస్ పోలీసులు, స్థానిక ఎస్ఐ బి మహేంద్ర ఆధ్వర్యంలో నిందితులను అరెస్టు చేసిట్లు సిఐ తెలిపారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

మీ కోసం అర్జీలు గడువులోపు పరిష్కరించాలి

అధికారులకు కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మీ కోసం కార్యక్రమంలో వచ్చే ఆర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితిల్లోనూ అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వీటిని ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'మీ కోసం' కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నందున ప్రతి ఒక్క అర్జీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వాటికి ఆర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కారం చూపాలని అధికారులకు దిశానిర్దేశం చేసారు. అధికారులు ప్రతి రోజు లాగిన్ అయి ఆన్‌లైన్‌లో వచ్చిన వినతులను చూడాలని ఆమె చెప్పారు. సాంకేతిక సమస్యల వలన క్షేత్రస్థాయిలో పరిష్కరించలేని అర్జీలు వస్తే ఆ విషయాన్ని ప్రజలకు అప్పుడే స్పష్టం చేయాలన్నారు. వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.చినఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జాన్సన్, వరకుమార్, డిప్యూటీ కలెక్టరు పార్థసారధి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

హక్కుల కోసం పోరాడతాం..అభివృద్ధికి సహకరిస్తాం

ఐటిసి ఈఆర్‌ఎంను కలిసిన ఐఎల్‌టిడి ఫెడరేషన్ (సిఐటియు) నూతన కార్యవర్గం

ఐటిసి ఈఆర్‌ఎం టిఎ పవన్ కుమార్‌ను కలిసిన నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - చీరాల

కార్మిక హక్కులు కోసం, కార్మిక సంక్షేమం కోసం పోరాడుతూనే ఫ్యాక్టరీ అభివృద్ధికి ఫెడరేషన్ సహకరిస్తుందని ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి అన్నారు. ఈ నెల 13న విజయవాడలో జరిగిన ఎపి ఫెడరేషన్ ఆఫ్ ఐఎల్టిడి కంపెనీ వర్కర్స్ (సిఐటియు) అనుబంధ రాష్ట్ర మహాసభలో ఎంపికైన నూతన రాష్ట్ర కమిటి సభ్యులను సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం గుంటూరు ఐటిసి కంపెని ఈఆర్‌ఎం టిఎ పవన్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యంలో నూతన కమిటి ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈఆర్‌ఎం పవన్ కుమార్ మాట్లాడుతూ ఫ్యాక్టరీ ఉత్పత్తి అభివృద్ధికి సహకరించి కలిసి పని చేయాలని నూతన కార్యవర్గాన్ని ఆయన కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నూతన అధ్యక్షులు గోసాల సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి, కోశాధికారి పఠాన్ కాలేషా, వర్కింగ్ ప్రెసిడెంట్ కెఎస్ఎన్ రామచంద్రరావు, ఉపాధ్యక్షులు బోయిన పోతురాజు, కొట్టు సూర్యనారాయణ, ఎం వసంతరావు, కోయ పోతురాజు, బి లక్ష్మీనారాయణ, ఎసు రత్నం, చింత శ్రీనివాస్, వాసంశెట్టి శివకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్ మజుందార్, సహాయ కార్యదర్శులు ఆర్ సామెల్ రాజ, ఎం సత్యమూర్తి, సత్తి శ్రీనివాసరెడ్డి, మెలిమి భీమరాజు, ప్రసాదుల నాగేశ్వరరావు, జి రామచంద్రరావు, భాస్కరరావు, తిరుమలరావు, ఎలీషా ఉన్నారు.

ఎన్టీఆర్ పార్కు ప్రారంభిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

టిడిపి ఆధ్వర్యంలోనే అత్యధిక డీఎస్సీలు

ప్రజాశక్తి- సంతమాగులూరు

టిడిపి కూటమి ప్రభుత్వంలో ఉపాధ్యాయులు, ఉద్యోగస్తులకు సముచిత స్థానం కల్పిస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని చవిటి పాలెంలో వివిధ అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. గ్రామంలో రూ.10 లక్షల ఖర్చుతో నిర్మించిన ఎన్టీఆర్ పార్కు, వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లు, రు.78.17 లక్షలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 6వ తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మద్యం దుకాణాల వద్ద ఉపాధ్యాయులను కాపలా పెట్టి ఉపాధ్యాయ వృత్తిని జగన్‌మోహనరెడ్డి అవమానించడమే కాకుండా ఉపాధ్యాయులను మానసిక క్షోభకు గురి చేశారని అన్నారు. యువతకు మాట ఇచ్చిన ప్రకారం డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు అత్యధిక సార్లు డీఎస్సీ నోటిఫికేషన్లు తెలుగుదేశం మాత్రమే ఇచ్చిందని అన్నారు. మంత్రి లోకేష్ నాయకత్వంలో విద్యా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో సంతమాగులూరు ఎఎంసీ చైర్మన్ తేలప్రోలు రమేష్, చేవూరి వాసురెడ్డి, తహశీల్దారు కె రవిబాబు, ఎంఈఓ వి కోటేశ్వరరావు, ప్రణతి, కోమటినేని శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ అధికారులు, సర్పంచి వల్లెపు వీరాంజనేయులు, మాజీ సర్పంచి గూళ్ళ ఏడుకొండలు, టిడిపి నాయకులు గంజి శ్రీను, హెచ్‌ఎం డేవిడ్, డ్రిల్ మాస్టర్ ఇ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నేడు తాగునీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - బట్టిప్రోలు

పనులు పరిశీలిస్తున్న సర్పంచ్

భట్టిప్రోలు గ్రామంలోని 6, 7 వార్డుల నందు వెల్లటూరు కాలువ ప్రక్కన తెనాలి సారమ్మ ఇంటి దగ్గర, మోటార్ షెడ్ ప్రక్కన ప్రధాన పైపులైను పగిలి పోవడంతో దళితవాడలోని సంపు వద్ద ఉన్న వాటర్ ట్యాంక్, కూరగాయ మార్కెట్ వద్ద ఉన్న వాటర్ ట్యాంక్, అద్దేపల్లి వాటర్ ట్యాంకు, కొత్త ట్యాంకు ద్వారా వచ్చే ప్రాంతాలకు మంగళవారం త్రాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని సర్పంచ్ ధారా రవి కరణ్మయి తెలిపారు. పైపులు పగిలిపోవటం వలన యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు చేపట్టామని, పైపులైన్ నిర్మాణ పనులు పూర్తికాగానే నీటిని విడుదల చేస్తారని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ ఎఇ పర్యవేక్షణలో పనులు వేగవంతం చేసినట్లు తెలిపారు. గ్రామస్తులు జరిగిన అసౌకర్యాన్ని గమనించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోటా శ్రీనివాసరావు, పాలవర్గ సభ్యులు, సిబ్బంది ఉన్నారు.

ఢిల్లీ స్కూల్‌లో నేడు ధరిత్రి దినోత్సవం

ప్రజాశక్తి - చెరుకుపల్లి

ప్రపంచ ధరిత్రి దినోత్సవం (ఎర్త్ డే) సందర్భంగా స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఐడిపిఎస్ గ్రూప్స్ చైర్మన్ పైనం ఏడుకొండలురెడ్డి తెలిపారు. విద్యార్థులకు చిన్నతనం నుండి భూమి, గాలి, నీరు, ఆకాశం, చెట్లు వంటి పర్యావరణ కారకాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు సోమవారం చెరుకుపల్లి, బాపట్ల, రేపల్లె ప్రాంతాల్లో గ్రీన్ పరేడ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణాల్లో పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లోని ఉన్నతాధికారులను కలిసి మొక్కలు అందజేయనున్నట్లు తెలిపారు. ర్యాలీలో పర్యావరణ ప్రేమికులు పాల్గొనాలని కోరారు.

ఉపాధి హామీని నీరుగార్చొద్దు

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వంకాయలపాటి రాణి

సమావేశంలో మాట్లాడుతున్న వంకాయలపాటి రాణి

ప్రజాశక్తి - బాపట్ల

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ కూలీలకు అందకుండా నీరుకార్చే యోచనను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విరమించుకోవాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వంకాయలపాటి రాణి డిమాండ్ చేశారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య ప్రజా సంఘాల కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో ఆమె మాట్లాడారు. సంఘం జిల్లా అధ్యక్షులు మంద్రు ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అనేక కారణాలతో కేంద్ర ప్రభుత్వం ఉపాధి నిధులు రూ.10లక్షల కోట్లు రద్దు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. పేదలు, వ్యవసాయ కూలీలను పనులకు దూరం చేయాలనే లక్ష్యంతో అనేక యాప్‌లు తీసుకొచ్చారని అన్నారు. దీనివల్ల సిగ్నల్స్ లేకపోవడంతో కూలీలు పనులకు వెళ్లినా హాజరు పడక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎప్పుడు పని చేస్తే అప్పుడు బిల్లులు ఇవ్వకుండా పొమ్మన లేక పొగ పెట్టినట్టు కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. రాష్ట్రంలో 2కోట్ల మంది పేదలు గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్నారని, వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక చదువుకున్న యువకులు సైతం ఉపాధి పనులకు వెళ్తున్నారని అన్నారు. అలాంటి వారికి పని చూపించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు. పేదలకు అన్నం పెడుతున్న ఉపాధి పథకానికి బిజెపి ప్రభుత్వం నిధులు తగ్గించిందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో రూ.లక్షల కోట్ల మేర ప్రజల డబ్బును ప్రభుత్వాలు పెట్టుబడిదారులు, కార్పొరేట్లకు కట్టబెడుతున్న పరిస్థితుల్లో సంక్షేమ పథకాలు, సబ్సిడీ వల్ల పేదలు సోమరిపోతులు అవుతున్నారని వంకర వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు వంద రోజులు పని చూపించాలని, వేసవి అలవెన్స్, వారం వారం ప్లే స్లిప్పులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనులు పర్యవేక్షించే మేట్లకు ప్రత్యేక పారితోషకం ఇవ్వాలని కోరారు. జిల్లాలో అందరికీ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు. 200 రోజులు పని దినాలు రూ.600 కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి కృష్ణమోహన్, జిల్లా ఉపాధ్యక్షుడు బి అగస్టీన్, జిల్లా నాయకులు ఎన్ సుబ్బారావు పాల్గొన్నారు.

పర్చూరు సచివాలయంలో అర్జీ సమర్పిస్తున్న పొగాకు రైతులు

నల్లబర్లీ పొగాకు కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి - పర్చూరు

నల్లబర్లీ పొగాకుకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయించాలని రైతులు కోరారు. స్థానిక పంచాయతీ సచివాలయం ప్రాంగణంలో సానిటరీ ఇన్స్‌పెక్టరుకు రైతుల సమస్యపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ పొగాకు రైతుల సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. పొగాకు సాగు చేసిన రైతులుకు ఎకరాకు రూ.లక్ష నుంచి రూ.లక్షన్నర వరకు ఖర్చయిందని తెలిపారు. సాగుకు ముందు పండించిన పొగాకును కొంటామని చెప్పిన కంపెనీలు పంట చేతికి వచ్చిన తర్వాత కొనుగోలు చేసేందుకు ముందుకు రావడంలేదని అన్నారు. బర్లీ పొగాకును పొగాకు బోర్డు కిందకూ తీసుకురావాలని కోరారు. పొగాకు కొనుగోలు చేసే విధంగా కంపెనీలను ఒప్పించాలని డిమాండు చేశారు. గతేడాది కంటే ధర తగ్గకుండా చూడాలని అన్నారు. పొగాకు రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు. రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం చొరవ తీసుకోకుంటే ఆందోళన తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం, అధికారులు జోక్యం చేసుకుని నల్లబర్లీ కొనుగోలు చేయాలని కోరారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు ఎం డేవిడ్, కె ప్రభుదాసు, మస్తాన్ బాబు, బి బాబు, నాగరాజు, టి శివ నాగేశ్వరరావు, బి శ్రీనివాసరావు, టి శంకర్రావు పాల్గొన్నారు.

'చెత్త సేకరణ' కుటుంబాలను పరిశీలించిన కలెక్టర్

◆ ఇళ్ళు నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు ◆ అండగా ఉండి ఆదుకుంటాం : ఎమ్మెల్యే కొండయ్య

మాట్లాడుతున్న కలెక్టర్ మురళి, ఎమ్మెల్యే కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోని విఠల్ నగర్ రైల్వే గేటు సమీపంలోని స్మశానం వద్ద రోడ్డుపై చంటి బిడ్డలతో నివాసం ఉంటున్న చెత్త సేకరణ కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను డిబిఆర్‌సి ఏరియా కో ఆర్డినేటర్ భగవాన్ దాస్ కలెక్టర్ జె వెంకట మురళి, ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య ద్రుష్టికి తీసుకువచ్చారు. ఈ స్పందించిన కలెక్టర్, ఎంఎల్ఎ ప్రజా దర్బార్ ముగిసాక ఆ ప్రాంతానికి వెళ్లి చెత్త సేకరిణతో జీవిస్తున్న అరవమాల కుటుంబీకుల సమస్యలు పరిశీలించారు. వారి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. సొంత ఇళ్ళు లేకపోవడంతో స్మశానంలోనే తామంతా జీవనం సాగిస్తున్నామని అన్నారు. తమకు గృహ నిర్మాణం చేపట్టి, తాగునీరు, విద్యుత్ కనెక్షన్, జీవన ఉపాధి కల్పించాలని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కలెక్టర్ వెంకట మురళి హౌసింగ్ పీడీతో ఫోన్లో మాట్లాడి తక్షణమే యుద్ధ ప్రాతిపదికన ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. ఆ దిశగా నివేసన స్థలాల ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య మాట్లాడుతు ఎలాంటి సమస్యలున్నా తాను ప్రత్యేక చొరవ తీసుకోని ప్రభుత్వ పథకాలన్నింటిని అందిస్తామని చెప్పారు. పెన్షన్లు, కుట్టు శిక్షణ అందించి ఉపాధి చూపించి అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వేసవి కావడంతో రోడ్లపై అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారు కాబట్టి రెవెన్యూ అధికారులు తక్షణమే ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. పూర్తి వివరాలు సేకరించి సత్వరమే సమస్య పరిష్కరించాలని సూచించారు. ఎమ్మెల్యే కొండయ్య చొరవతో కలెక్టర్ తమ ప్రాంతాన్ని అధికారులతో కలసి పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని సూచించడంతో చెత్తసేకరణ నివాసితులు, అరవ మాల మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, కమిషనర్ అబ్దుల్ రషీద్, తహాశీల్దారు గోపికృష్ణ పాల్గొన్నారు.

అర్జీ స్వీకరిస్తున్న రేపల్లె ఆర్‌డిఓ రామలక్ష్మి

ప్రజావేదికను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - రేపల్లె

ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌డిఓ ఎన్ రామలక్ష్మి కోరారు. ఆర్‌డిఓ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యలపై పిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా మూడు అర్జీలు వచ్చాయని ఆమె తెలిపారు. రేపల్లె మండలం నల్లూరు గ్రామం నుండి దివి హరికృష్ణ ఇంటి స్థలం ఆక్రమణ జరిగినదని, ఆక్రమణలను తొలగించాలని, నిజాంపట్నం మండలం ప్రజ్ఞం గ్రామంకు చెందిన స్వామి సుబ్రహ్మణ్యం తనకు చెందిన ఇంటి స్థలం నందు సిసి రోడ్డు నిర్మాణం జరిగినదని, తన స్థలానికి నష్టపరిహారం మంజూరు చేయాలని, అడవులదీవి గ్రామానికి చెందిన షేక్ జిలాని తన భూమిని ఆన్లైన్‌లో నమోదు చేయాలని కోరుతూ వినతి పత్రాలు ఇచ్చినట్లు తెలిపారు. ఆయా అర్జీలను పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు.

మామిడి రైతు డీలా..!

- అనుకూలించని వాతావరణం
- తెగుళ్లతో దెబ్బతిన్న పూత, పిందె
- ఆందోళనలో రైతన్నలు

పూత పిందెలోని మామిడి చెట్టు

ప్రజాశక్తి-శింగరాయకొండ

నిన్నమొన్నటి వరకూ ఆశా జనకంగా ఉన్న మామిడి రైతుల పరిస్థితి ఒక్కరిగా మారిపోయింది. తెగుళ్ల దెబ్బకు అల్లాడిపోతున్నారు.తోటల్లో వచ్చిన పూత, పిందెలు చూసి సంబరపడ్డారు. మంచి ఆదాయం వస్తుందని ఆశ పడ్డారు. ప్రస్తుతం వారి ఆశ నిరాశగా మారింది. మామిడి తోటల్లో పూతలు బాగా వచ్చాయి. అక్కడక్కడ పిందెలు కూడా వచ్చాయి. రైతులు మంచి ఆదాయాలు వస్తాయని ఆశించారు. అయితే వాతావరణంలో వచ్చిన మార్పులు కారణంగా పూత, పిందెలు రాలిపోతున్నాయి. వాటిని కాపాడుకొనేందుకు రైతులు అనేక అవస్థలు పడుతున్నారు. వ్యయ ప్రయాసలకు ఓర్చి రకరకాల మందులు పిచికారీ చేస్తున్నారు. అయినప్పటికీ ఫలితం కనిపించడం లేదు. దీంతో ఏమి చేయాలో పాలుపోక లబోదిబో మంటున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గుడ్లూరు, ఉలవపాడు శింగరాయ కొండ మండలాల్లో మామిడి తోటలు పెద్దఎత్తున సాగవుతున్నాయి. ఇక్కడి కాయలకు మంచి డిమాండ్ ఉంటుంది. వాస్తంగా ఈనెల చివరి నుంచి మామిడి కాయలు మార్కెట్‌లోకి రావాల్సి ఉంది. అయితే ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడ లేదు. వాతారణంలో వచ్చిన మార్పుల కారణంగా పూత, పిందెలు రాలిపోయాయి. ఏచెట్టుకు చూసిన ఒకటి రెండు కాయలు మాత్రమే కనిపిస్తున్నాయి. టిప్స్, నల్ల తామర, తేనెమంచు లాంటి తెగుళ్ల కారణంగా పూత, పిందెలు రాలిపోయాయి. అక్కడక్కడా ఉన్న చిన్నచిన్న కాయలను సైతం పురుగులు ధ్వంసం చేస్తున్నాయి. ఈ ఏడాది 40 శాతానికి మించి దిగుబడి వచ్చే పరిస్థితి లేదని మామిడి రైతులు చెబుతున్నారు. నష్టాల బాట తప్పదని ఆవేదన చెందుతున్నారు.

నల్లగా మారిన మామిడి పిందె



పురుగుల కారణంగా దెబ్బతిన్న మామిడి కాయ

వెరైటీ హోమ్స్ అధినేత తానిపర్తి శేషిరెడ్డి-అరుణ దంపతుల కనిష్ఠ పుత్రుడు నిరంజన్‌రెడ్డి - మోహన సాయిల వివాహం ఆదివారం రాత్రి సంతనూతలపాడు మండలం, మంగమూరులో నిర్వహించారు. ఈ వేడుకల్లో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పాల్గొని... నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ప్రజాశక్తి, సంతనూతలపాడు

25న పురస్కార గ్రహీతకు సత్కారం

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇటీవల కందుకూరి విశిష్ట పురస్కారాన్ని అందుకున్న ప్రముఖ పౌరాణిక నటుడు మిడసల మల్లికార్జునరావును ఈనెల 25న సత్కరించనున్నట్లు శ్రీనాగినేని నరసింహారావు మెమోరియల్ ఆర్ట్స్ అండ్ అసోసియేషన్ సంస్థ ప్రధాన కార్యదర్శి కనమాల రాఘవులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 25న ఒంగోలు సివిఎన్‌రీడింగ్ రూమ్ ఆవరణలో సాయంత్రం 6 గంటలకు సన్మాసభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజానాట్య మండలి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు ,నటుడు డాక్టర్ పరాంకుశం కేశవాచార్యులు, నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ,కళామిత్రమండలి సంస్థ జాతీయఅధ్యక్షుడు డాక్టర్ నూనె అంకమ్మరావు, శ్రీకృష్ణదేవ రాయసాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షుడు కుర్రా ప్రసాద్ బాబు, ప్రముఖ నటులు, దర్శకులు రాయపాటి ఆశీర్వాదం హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.

నిందితులను శిక్షించాలి

ప్రజాశక్తి-టంగుటూరు

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం మల్లాం గ్రామంలో దళితులను సాంఘిక బహిష్కరణ చేసిన ఆ గ్రామ పెత్తందార్లపై అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ కొండపి నియోజకవర్గ కార్యదర్శి చేసుపోగు మోజెస్ డిమాండ్ చేశారు.శాంతి భద్రతల పేరుతో రాజీ చేసి పెత్తందార్లపై ఎలాంటి చర్యలూ తీసుకోక పోవటం దుర్మార్గమన్నారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆ గ్రామాన్ని సందర్శించి దళితుల కు ధైర్యం కల్పించాలని కోరారు. సమస్యకు మూలమైన విద్యుత్ షాక్‌తో చనిపోయిన దళిత యువకుడి కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు.

మద్దిరాలపాడులో ర్యాలీ

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

పిల్లలకు బంగారు భవిష్యత్ ప్రభుత్వ పాఠశాలల్లోే ఉందని ఎంఇఒలు రవి ,రమణయ్య తెలిపారు. మండల పరిధిలోని మద్దిరాలపాడు గ్రామంలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎన్‌రోల్ మెంట్ డ్రైవ్‌లో సోమవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు ఉమ్మనేని రామారావు, కరిముల్లా , అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల 'పల్లెనిద్ర'

ప్రజాశక్తి- నాగులుప్పలపాడు

మండల పరిధిలోని నిడమానూరు గ్రామంలో పోలీసులు సోమవారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. చట్టాల పట్ల అవగాహన కల్పించారు. చిన్న విషయాలకు ఆవేశాలకు లోనుకాకుండా సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. శాంతిభద్రతల గురించి గ్రామ పెద్దలతో చర్చించారు. గ్రామాల్లో గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తే తమకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, సర్పంచి వడ్డి ముక్కల శ్రీనివాసరావు , గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

సాంబశివరావు దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

సాంబశివరావుకు సన్మానం

ప్రజాశక్తి-శింగరాయకొండ : శింగరాయకొండ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తన్నీరు సాంబశివరావు ఈనెల 30న ఉద్యోగ విరమణ చేయనున్నారు. అందులో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది సోమవారం సాంబశివరావు, లక్ష్మి పార్వతి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ కత్తి శ్రీనివాసరావు. ఆవుల శ్రీనివాసరావు, పొన్నలూరు ఎంఇఒ తన్నీరు హరిబాబు, ప్రధానోపాధ్యాయురాలు కె. మహాలక్ష్మి సిహెచ్.పద్మజ, ప్రసాదు, యుటిఎఫ్ నాయకులు కొల్లూరు వెంకయ్య , బండి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నీటి తొట్లు పరిశీలన

ప్రజాశక్తి-పొన్నలూరు : మండల పరిధిలోని వెంకుపాలెం గ్రామంలో ఎంపిడిఒ డాక్టర్ సుజాత సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా వేసవిలో పశువుల దాహార్తిని తీర్చేందుకు నిర్మించిన నీటి తొట్లను పరిశీలించారు. అనంతరం పెండింగ్‌లో ఉన్న పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం, గ్రామంలోని సైడ్ కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామంలో మురుగు కాలువల నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర, ఎపిఒ సుధాకర్, టిఎ అనీల్, టిడిపి నాయకుడు మాదాల ప్రసాదు తదితరులు పాల్గొన్నారు

శ్మశాన వాటికలకు స్థల సేకరణ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు : మండల పరిధిలోని బి.నిడమానూరు అంబేద్కర్ కాలనీ మరియు క్రిస్టియన్ కాలనీలకు శ్మశాన వాటికల కోసం స్థల సేకరణ చేస్తున్నట్లు కూటమి నాయకులు తెలిపారు. విఆర్ఓ భూపతి చంద్రమోహన్, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సర్వేయర్ సుధీర్ కుమార్ స్థలాన్ని సర్వే చేశారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు అంబేద్కర్ కాలనీకి ఎ1.20 సెంట్లు, క్రిస్టియన్ కాలనీకి ఎకరా చొప్పున స్థలానికి కొలతలు వేశారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ సుధీర్ కుమార్, విఆర్ఓ చంద్రమోహన్, విఆర్ఎ భరత్, సహాయకులు నవీన్,గ్రామ కూటమి నాయకులు పాల్గొన్నారు.

మెడికల్ కిట్లు అందజేత

ప్రజాశక్తి-మద్దిపాడు

అధికారుల సమన్వయంతో ఉపాధి పనుల్లో వేగం పెంచాలని టిడిపి మండల అధ్యక్షుడు మండవ జయంత్ బాబు తెలిపారు. ఉపాధి కూలీలకు కోసం తన సొంత నిధులతో మెడికల్ కిట్లు, టార్పాలిన్ పట్టలు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా జయంత్ బాబు మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి కూలీలను పెంచేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. చేసిన పనులకు వెంటనే డబ్బులు వచ్చేలాగా చూడాలన్నారు. ఎంపిడిఒ శ్రీనివాస్ వరప్రసాద్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా ఉపాధి కూలీలకు రక్షణ కోసం మండల పరిధిలోని 22 పంచాయతీలకు సంబంధించిన ఫీల్డ్ అసిస్టెంట్లకు తన సొంత నిధులతో రూ.26 వేలు విలువైన మెడికల్ కిట్లు, పట్టాలు అందజేసిన జయంత్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్లకు జయంత్ బాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ ధనుంజయ్ వర్మ, మాజీ సర్పంచి ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, ఎంఐఎస్ ఆర్ఇజిఎస్ జెఇ కిషోర్ కుమార్, దొడ్డవరపాడు ఉపసర్పంచి ముల్లూరి మురళి, నరసింహారావు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మెడికల్ కిట్లు అందజేస్తున్న జయంతి బాబు

ఘనంగా వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఐబె) 80వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక మల్లయ్య లింగం భవన్ లో ఐబె ప్రకాశం జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒంగోలు ప్రాంతీయ కార్యాలయ అధికారి రవికుమార్, కెనరా బ్యాంక్ ఒంగోలు ప్రాంతీయ అధిపతి భీమా రాఘవేందర్ హాజరయ్యారు. ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో బ్యాంకు ఉద్యోగుల హక్కుల కోసం, ఉద్యోగుల సంక్షేమం కోసం సంఘటితం కావాలని సూచించారు. సంఘ నాయకులు పి.కె.రాజేశ్వరరావు వి. పార్థసారథి మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో ఆల్ ఇండియా బ్యాంకు ఎంప్లాయిస్ అసోసియేషన్ నిర్వహిస్తున్న పోరాటాలను గుర్తు చేశారు. ఐబె ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని సిబ్బందిని కోరారు. అనంతరం యూనియన్ నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన బ్యాంకు ఉద్యోగులకు మెమెంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా బ్యాంకు ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ కౌన్సిల్ సెక్రటరీ, రాజీవ్ రతన్ దేవ్, అధ్యక్షుడు పి. సుబ్బారావులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్. నారాయణ, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు, రామయ్య, ఉమాశంకర్, బ్రహ్మయ్య నాయుడు, షేక్ హసన్, బ్రహ్మయ్య ,కష్టారెడ్డి, ఏడుకొండలు, ఉమాపతి, బ్యాంకు సీనియర్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న యూనియన్ నాయకులు

ముస్లిముల భారీ ర్యాలీ

ప్రజాశక్తి - వేటపాలెం

వక్ఫ్ బోర్డు చట్ట సవరణ మైనార్టీల హక్కులపై దాడేనని పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు ఆరోపించారు. ముస్లిమ్స్ ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని దేశాయిపేట రామనగర్ నుండి తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ముస్లిం వ్యతిరేక చట్టాలు చేస్తుందని అన్నారు. 1995 వక్ఫ్ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ హడావుడిగా సవరణ చట్టం ఆమోదించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రతిపక్షాల వాదనలు, ముస్లిం సమాజ అభ్యంతరాలు పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరించారని అన్నారు. 11మంది ముస్లిం సభ్యులు ఉండాల్సిన సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్లో ఏడు మంది ముస్లిమేతరులు సభ్యులుగా ఉండే అవ కాశం కల్పించారని అన్నారు. మిగతా నలుగురిలో ఇద్దరు స్త్రీలు ఉంటారని, అంటే కేవలం ఇద్దరు ముస్లిం పురుషులు మాత్రమే సభ్యులుగా ఉండేలా సవరణ చేయడం అంటే వక్ఫ్ ఆస్తులు కాజేసేందుకు కుట్ర చేశారని అన్నారు. వందల సంవత్సరాల క్రితం దాతలు వక్ఫ్కు ఇచ్చిన ఆస్తులకు ఒకవేళ సరైన పత్రాలు దొరకకపోతే దాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని, ఇలాంటి చట్టాన్ని తెచ్చిన బిజెపి ప్రభుత్వ అసలు ఉద్దేశం ముస్లింల అణిచివేత అనేది స్పష్టంగా కనబడుతుందని అన్నారు. దురదృష్ట వశాత్తు బిజెపి మిత్రపక్షాలు కూడా ఈ విషయంలో మౌనంగా మద్దతు పలుకుతున్నాయని అన్నారు. ముస్లింల వక్ఫ్ ఆస్తులకు, ఇతర మతాల ఆస్తులకు రాజ్యాంగబద్ధమైన అనుమతి ఉందని, కానీ బిజెపి వాటి జోలికి వెళ్లకుండా కేవలం ముస్లింల వక్ఫ్ ఆస్తులను మాత్రమే లక్ష్యం చేసుకుని వివక్షపూరితమైన చట్టాన్ని రూపొందించిందని అన్నారు. ఈ సవరణ చట్టం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు ఉమ్మడి జాబితాలో ఉన్న వక్ఫ్ సవరణ చట్టాన్ని మన రాష్ట్రంలో అమలు చేయబోమని ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దారు దాసరి శ్రీకాంత్కు అందజేశారు. కార్యక్రమంలో షేక్ ఖమురుద్దీన్, మహమ్మద్ అనజ్, అల్లావుద్దీన్, సిరాజ్ అన్సారీ, సత్తార్, నాయబా, షఫీ, షమీం, సుభాన, షేక్ కరీమ్, అక్రమ్, హుమాయూన్ భాషా, హనీఫ్, షఫీ, కరీం, మాబూజానీ, జిలానీ పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డ్ చట్ట సవరణ రద్దు చేయాలని కోరుతూ ర్యాలీ

విద్యార్థికి లాప్టాప్ అందిస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

టాలెంట్ సెర్చ్ పరీక్షకు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి - బాపట్ల

జాతీయస్థాయిలో ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఆర్గనైజేషన్ పరీక్షకు బాపట్ల శ్రీనివాస్ నగర్ కాలనీ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని ఆట్ల అభిలాస్య ఎంపికైనట్లు కళాశాల ఎన్ఎజి ఎం అంజయ్య తెలిపారు. ఎంపికైన విద్యార్థికి శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ ల్యాప్ టాప్ బహుకరించి అభినందించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ అప్పాజీ, ప్రిన్సిపల్ అరుంధతి దేవి, కోఆర్డినేటర్ గోపీచంద్, డీన్ శివకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ప్రమాదంలో తిరగబడ్డ కారు

జాతీయ రహదారిపై ఫల్టీ కొట్టిన కారు

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని అలవలపాడు అడ్డరోడ్డు సమీపంలో జాతీయ రహదారిపై కారు బోల్తా పడిన ఘటనలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయపడ్డారు. తమిళనాడు రాష్ట్రం వేలూరు నుండి బీహార్ వెళుతున్న టిఎన్73 ఎసి 5344 నంబరు గల గ్లాజా కారు ముందు టైరు బరస్ట్ కావడంతో రోడ్డు మధ్యలో ఉన్న సిమెంట్ దిమ్మెలను ఢీకొని బోల్తా పడింది. సోమవారం ఉదయం ఆరున్నర గంటల సమయంలో అల్లపాడు అడ్డరోడ్డు సమీపంలో జాతీయ రహదారిపై చోటుచేసుకున్న ఘటనలో కారు నడుపుతున్న జి మురళీధరన్ (వేలూరు) తోపాటు అందులో ప్రయాణిస్తున్న శశికళ అనే మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం తెలుసుకున్న హైవే పెట్రోలింగ్ సిబ్బంది గాయపడిన ఇద్దరిని చికిత్స నిమిత్తం హైవే అంబులెన్స్లో ఒంగోలు కిమ్స్కు తరలించారు. రోడ్డుపై పడిపోయిన కారును మార్జిన్లోకి తీసి ట్రాఫిక్కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు.

శనక్కాయల ట్రాక్టర్ బోల్తా

ప్రజాశక్తి - కారంచేడు

చీరాల వైపు నుండి పర్చూరు వైపు శనక్కాయలు లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ రోడ్డు సోమవారం ఉదయం బోల్తాపడింది. స్థానికుల సమాచారం మేరకు చీరాల నుండి పర్చూరులోని ఒక కోల్డ్ స్టోరేజికి శనక్కాయలు తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు ఒకదాని పక్కన మరొకటి వెలుతుండంతో ఒకదానికొకటి తగిలి ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. దీంతో ఒక ట్రాక్టర్ బోల్తా పడి శెనక్కాయలు మొత్తం పక్కకు ఒరిగిపోగా మరొక ట్రాక్టర్లోని శనక్కాయల లోడు కింద పడిపోయింది. ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. ప్రమాదంలో శనక్కాయల బస్తాలు రోడ్డు మీద పడటంతో స్థానిక పోలీసు సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్కు అంతరాయం లేకుండా చేశారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-జూదరులు

మండల పరిధిలోని రావులకొల్లు గ్రామంలో దాడులు నిర్వహించిన పేకాట ఆడుతున్న ముగ్గురు జూదరులను సోమవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ అనూక్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.21, 570 రూపాయల విలువైన నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లల పోషణలో జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కారంచేడు

చిన్నపిల్లల ఆహార పోషణలో తల్లులు జాగ్రత్తలు తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ హిమబిందు చెప్పారు. పోషణ పక్షోత్సవంలో భాగంగా కారంచేడు 8వ అంగన్వాడి కేంద్రం వద్ద సోమవారం పోషణ పక్షోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త శివలీల, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

వేమూరు : అధిక పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు వినియోగించుకోవాలని మోదుకూరు సెక్టార్ సూపర్వైజర్ నాగరాజ కుమారి సూచించారు.

యద్దనపూడి : పోషణ పక్వాడ కార్యక్రమంలో డిటి మస్తానరావు మాట్లాడుతూ చిన్న పిల్లకు పౌష్టిక ఆహారం అందిస్తే ఆరోగ్య వంతమైన సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గర్భిణీగా ఉన్న స్త్రీ తీసుకోవలసిన ఆహారం, పిల్లలకు అందించవలసిన ఆహారం తెలిపారు. పోషణకు సంబంధించిన నినాదాలు ఇస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ సుజాత, ఎపిఎం వెంకటరావు పాల్గొన్నారు.

వేమూరులో పోషణ ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు

అంగన్వాడీ పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి - పర్చూరు

ఐసిడిఎస్ పర్చూరు ప్రాజెక్టు పరిధిలోని 13 అంగన్వాడి కేంద్రాల్లోని ఐదేళ్లు నిండిన పిల్లలకు సోమవారం గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేట్ నిర్వహించారు. పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసిన ఐదేళ్ళ నిండిన పిల్లను వారి తల్లి, దండ్రులతో మాట్లాడి నెహ్రూ కాలనీలోని ప్రాథమిక పాఠశాల్లో చేర్పించినట్లు అంగన్వాడి సూపర్వైజర్ దీపాదేవి తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం జయలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్త శ్రీలక్ష్మి, తల్లి, దండ్రులు పాల్గొన్నారు.

అద్దంకి : మండలంలోని తిమ్మాయపాలెం మండల పరిషత్ పాఠశాల నందు ప్రభుత్వాలు ఆదేశాల ప్రకారం బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు సోమవారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో హెచ్ఎం పి గంగాధర్, హెచ్ఎం ఎంవి రమణారెడ్డి పాల్గొన్నారు.

పిల్లల్ని అభినందిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

రాజ్యాంగం పుస్తకాల సెట్లు పంపిణీ చేస్తున్న రంగారావు

రాజ్యాంగంపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

భారత రాజ్యాంగంపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు తెలిపారు. విద్యార్థులు, యువతకు భారత రాజ్యాంగంపై కనీస అవగాహన అనే అంశంపై ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక, ఒపిడిఆర్, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జులైలో వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా విద్యార్థులు, యువతను సమాయత్తం చేసేందుకు సోమవారం భారత రాజ్యాంగ పీఠిక పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ హక్కులను కాపాడుకునేందుకు అవగాహన కలిగి ఉండాలన్నారు. అవగాహన కల్పించేందుకు వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పి పేరయ్య, ఒపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుధాకరరావు, భీమవరపు సుబ్బారావు, విశ్రాంత హెచ్ఎం ధూళిపాళ్ల వెంకటేశ్వర్లు, హెచ్ఎం జి కష్టకుమారి, ఉపాధ్యాయులు డి చంద్రశేఖర్, రవీంద్ర భారతి హైస్కూల్ హెచ్ఎం లక్ష్మి రాజ్, మల్లికార్జునరావు, భాష్యం స్కూల్ హెచ్ఎం రమణారావు, రామ్ నగర్ మున్సిపల్ హై స్కూల్ హెచ్ఎం ములుకుట్ల సుబ్రహ్మణ్యేశ్వర శర్మ, శ్రావణి, ఏడుకొండలు, మల్లికార్జున రావు, మోహన వంశీ, అనంతలక్ష్మి పాల్గొన్నారు.

వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పంగులూరు

ఈనెల 10న ముప్పవరం ఫ్లైఓవర్పై బైకును కారు ఢీకొట్టిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పంగులూరు గ్రామానికి చెందిన జంపు శంకరరావు (55) గుంటూరు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. మృత దేహాన్ని గుంటూరులోనే పోస్టుమార్టం నిర్వహించి పంగులూరు తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. మార్టూరులోని కూరగాయల మార్కెట్లో రోజు వారి కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్న జంపు శంకర్రావు రోజు లాగే మార్టూరు కూరగాయల మార్కెట్కి వెళ్లి విధులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో ఇంటికి వస్తుండగా ఈనెల 10న గురువారం ముప్పవరం ఫ్లైఓవర్ మీద బైకును కారు ఓవర్ టెక్ చేసే సందర్భంలో బైక్ను బలంగా ఢీ కొట్టింది. ప్రమాదంలో బైక్ మీద ఉన్న శంకర్రావుకు తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం ఒంగోలులోని ప్రైవేట్ హాస్పిటల్కు తరలించి తలకు ఆపరేషన్ చేయించారు. అయినప్పటికీ కోలుకోలేదు. శంకరావు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తల్లడిల్లిపోయారు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

వృక్షాలకు నీరు అందిస్తున్న దృశ్యం

వృక్ష సంరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - అద్దంకి

ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా రోటరీ మాజీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు సౌజన్యంతో రోటరీ ఆధ్వర్యంలో తహశీల్దారు, మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో 40చెట్లకుపైగా చెట్లకు 100 లీటర్లు పట్టే విధంగా పెద్ద నీటిపా దులను చేసి ట్రాక్టర్ ట్యాంకర్తో నీటిని నింపారు. తహశీల్దారు జి చరణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని అన్నారు. చప్పిడి వీరయ్య, డాక్టర్ యు దేవపాలన, మల్లాది శ్రీనివాసరావు, చుండూరు మురళి, మల్లాది శ్రీనివాసరావు, ఎఎస్ఓ అమర్నాథ్, తాళ్లూరు బాబురావు, జ్యోతి చంద్రమౌళి, పవన్, లక్ష్మారెడ్డి, శ్రీను, శివ పాల్గొన్నారు.

మార్టూరులో మాట్లాడుతున్న రావుల బాపయ్య

సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు పఠాన్ ఖాదర్ వలి, కమిటీ సభ్యుల కృషి అభినందనీయమని రావుల బాపయ్య, షేక్ మహ్మద్ బాషా అన్నారు. ఆ సంస్థ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా మార్కెట్ యార్డ్ నందు సోమవారం సమావేశం నిర్వహించారు. అనంతరం పఠాన్ ఖాదర్ వలిని ఘనంగా సన్మానించారు. విజయ ప్రసాద్, మేనేజర్ రామకోరి అనీల్, మౌలాలి, తగెడ్ల ఆంజనేయులు, షేక్ బాషా, కన్నెగంటి శ్రీనివాస్, పుట్ట అయ్యప్పస్వామి, విశ్రాంత ఎస్ఐ కె హరిబాబు, సకల ఆంజనేయులు, అరక గంగయ్య, బొల్లాపల్లి పాల్, అమ్మ ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు, రహిమ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి : కొండయ్య
- అందరూ కలిసి పనిచేస్తే మంచి ఫలితాలు
- లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మత్తులకు ప్రణాళికలు

ప్రజాశక్తి - చీరాల

అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలని, బీచ్‌లను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ జె వెంకట మురళి స్థానిక అధికారులకు సూచించారు. నియోజకవర్గ అభివృద్ధిపై స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శాసన సభ్యులు ఎంఎం కొండయ్యతో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించారు. పట్టణంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి రూ.10.2కోట్ల జల జీవన్ మిషన్ నిధులతో పనులు చేపడతామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు రూ.60లక్షలు ఆర్‌డబ్ల్యుఎస్ ద్వారా మంజూరు చేస్తామని అన్నారు. నియోజకవర్గంలోని ఐదు ఎత్తిపోతల పథకాలు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు చేయిస్తామని చెప్పారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.8.25 కోట్లతో అభివృద్ధి పనులు చేసేందుకు నిధుల కేటాయింపులు జరిగాయని తెలిపారు. అదనంగా మరో రూ.1.75 కోట్ల నిధులు వెచ్చిస్తామని అన్నారు. డిఎంఎఫ్ కింద మరో రూ.2కోట్ల నిధులు బీచ్ అభివృద్ధికి మంజూరు చేస్తామని అన్నారు. వివిధ శాఖలు, ఆయా పథకాల ద్వారా మరో రూ.2కోట్లతో పనులు చేపడతామని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.1.50 కోట్లతో పట్టణంలో మురికి నీటి వ్యవస్థ అభివృద్ధి పనులు చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, నిధులు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య

వెచ్చించేందుకు పరిశీలిస్తామని అన్నారు. రూ.150కోట్లతో ఫిషింగ్ హార్బర్ నిర్మించడానికి తయారు చేసిన డిపిఆర్‌ను యుద్ధ ప్రాతిపదికన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపాలని అన్నారు. చీరాల వాడరేవు, రామాపురం బీచ్‌లలో బయో టాయిలెట్స్ నిర్మిస్తామని అన్నారు. పర్యాటక రంగంగా మారనున్న బీచ్‌ల వద్ద రక్షణ చర్యలు పెంచాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. రైల్వే ట్రాక్‌పై ఆర్‌ఓబి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. మసీద్ సెంటర్, పేరాల రైల్వే గేట్ వద్ద ట్రాఫిక్‌ను నియంత్రించాలని అన్నారు. పట్టణంలో నిరుపేదలకు ఇంటి స్థల సమస్య పరిష్కరిస్తామని అన్నారు. పనుల్లో జాప్యం చేయరాదని అధికారులకు సూచించారు. ప్రతి నెల రెండు రోజులు నియోజకవర్గ స్థాయిలో పిజిఆర్‌ఎస్ నిర్వహిస్తామని తెలిపారు. పట్టణంలో మురుగు నీటి వ్యవస్థ అభివృద్ధి చేయాలని శాసన సభ్యులు కొండయ్య కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కాల్వల నిర్వహణ అధ్వానంగా ఉందని, నూతనంగా కాల్వలు నిర్మించాలని అన్నారు. స్మశాన భూమి ఆక్రమణకు గురవుతుందని, తక్షణమే ఆక్రమణలు తొలగించాలని అన్నారు. కాల్‌మనీ తరహాలో వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారని, వాటిని నియంత్రించాలని కోరారు. దెబ్బతిన్న రహదారులు నిర్మించాలని అన్నారు. ఇంటి స్థలాలు లేక పేదలు కాల్వ గట్లపై నివాసం ఉంటున్నారని వివరించారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. సరిగా సరఫరా జరగడం లేదని అన్నారు. నియోజకవర్గంలో రెండు విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మించాలని అన్నారు. ఫిషింగ్ హార్బర్, హ్యాండ్ లూమ్ పార్కుల నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. జగనన్న కాలనీల్లో ఖాళీ స్థలాలను నిరుపేదలకు కేటాయించాలని అన్నారు. ఉపాధి హామీ పథకం నిధులు అదనంగా కేటాయించి, అభివృద్ధికి సహకరించాలని కోరారు. 3వేల మంది మహిళలకు కుట్టు శిక్షణలు ఇవ్వడానికి ప్రణాళిక రూపొందించామని అన్నారు. కార్యక్రమంలో జెసి ప్రఖర్ జైన్, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, డిఆర్‌ఒ జి గంగాధర్ గౌడ్, ఆర్‌డిఒ చంద్రశేఖర్, కమిషనర్ అబ్దుల్ రషీద్ పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన అధికారులు

కుట్టు శిక్షణ సర్టిఫికెట్లు పొందినవారితో బిఎఫ్‌ఎ సభ్యులు

ముగిసిన ఉచిత కుట్టు శిక్షణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భట్టిప్రోలు ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనవరిలో మొదలు పెట్టిన మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో మొట్ట మొదటి బ్యాచ్‌లో పది మందికి శిక్షణ ముగిసినది. వీరికి బిఎఫ్‌ఎ సభ్యులు బొలిశెట్టి జయబాబు ఆర్థిక సహాయంతో శిక్షణ అందించారు. కాగా శిక్షణ ముగించుకున్న మహిళలకు ధ్రువ పత్రాలు అసోసియేషన్ సభ్యులు అందచేశారు. శిక్షణ పొందిన మహిళలు కుట్టు మెషిన్స్ ద్వారా ఆర్థికంగా స్వయం సమృద్ధి పొందుతారని బిఎఫ్‌ఎ కార్యదర్శి బొలిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ కె సత్యనారాయణ, ఇసి సభ్యులు బి జయబాబు, డి ఆదినారాయణ, వి బాబూజీ, పి శివరామప్రసాద్, ఎం వెంకట్రావు, మధు, ట్రైనర్ నాగమణి పాల్గొన్నారు.

బాల్యవివాహాలపై మాట్లాడుతున్న ఎంపిడిఒ బి సింగయ్య

బాల్య వివాహాలు నిరోధించాలి

ప్రజాశక్తి - అద్దంకి

బాల్య వివాహాల నిరోధం పట్ల గ్రామాల్లో అవగాహన కల్పించాలని ఎంపిడిఒ బి సింగయ్య పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బాల్య వివాహాలు నిరోధించే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయకుండా కిశోరబాలికల తల్లి, దండ్రులకు మహిళా పోలీసు, ఎఎన్‌ఎం, అంగనవాడీ కార్యకర్తలు, గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కార్యవర్గం ఎన్నికపై చర్చ

ప్రజాశక్తి - అద్దంకి

ఎపి రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశం సోమవారం నిర్వహించారు. సమావేశానికి షేక్ మస్తాన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ ఎన్నికల సన్నాహకాలపై చర్చించారు. ఏకాభిప్రాయంతో నూతన కార్యవర్గ ఏర్పాటు చేయడం మంచి సంప్రదాయమని తెలిపారు. ఈ నెల 26న స్థానిక గీతా మందిరంలో నూతన కార్యవర్గం ఏర్పాటుకు సంబంధించి ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. స్థానిక ఎస్‌టిఒ పరిధిలోని అద్దంకి, పంగులూరు, కొరిశపాడు మండలాలకు చెందిన ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు పాల్గొనాలని కోరారు. సమావేశంలో సంఘం నాయకులు టి కృష్ణయ్య, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, మారం కోటేశ్వరరావు, తేలుకుట్ల మురళీధరరావు, సిహెచ్ అంజలీదేవి, బి అంజయ్య, కె సత్యనారాయణ, షేక్ గంజిసైదా పాల్గొన్నారు.

ఘనంగా ప్రకాశం పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి అద్దంకి

పట్టణంలోని ప్రకాశం ఎయిడెడ్ స్కూల్ 44వ వార్షికోత్సవం సోమవారం నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ టంగుటూరి ప్రకాశం మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఉన్నత స్థితికి రావాలని అన్నారు. సమాజం మేలు కోసం తమ వంతు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ షేక్ జహీరా మాట్లాడుతూ గత 44ఏళ్లుగా ఇందిరానగర్‌లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నదని అన్నారు. పాఠశాలలో చేరి మంచి స్థితికి చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాలుని విజయలక్ష్మి, సూర్య తేజ, రోహిణి రిజ్వాన, సౌజన్య, శరత్చంద్ర, విద్యార్థినీ, విద్యార్థుల తల్లి, దండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల కోలాట ప్రదర్శన, నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

అంకితభావంతో పనిచేసే వారికి గుర్తింపు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అంకితభావం, నిబద్ధతతో పనిచేసే ఉపాధ్యాయులు ఎక్కడున్నా ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ఎంఇఒ నీలం దేవరాజ్ అన్నారు. ఐలవరం జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు పచ్చారు హరికృష్ణ గత ఏడేళ్లుగా ఉపాధ్యాయంగా పనిచేసి మరో పాఠశాలకు బదిలీ కానున్న దృష్ట్యా ఆయనకు సోమవారం ఘన సన్మాన చేశారు. సన్మాన సభకు హెచ్‌ఎం మాచర్ల మోహనరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ పంచుమర్తి దుర్గ, గుల్లపల్లి పాఠశాల హెచ్‌ఎం కాటూరు లక్ష్మీనారాయణ, సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు, మాచర్ల హేమ సుందరరావు, అనగానే ఏడుకొండలు, చందులూరి తాండవ కృష్ణ ఉన్నారు.

హరికృష్ణను సన్మానిస్తున్న ఎంఈఓ నీలం దేవరాజ్

పమిడిపాడు మేజర్‌పై జంగిల్ క్లియరెన్స్

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని పవిడిపాడు మేజర్ కాలువపై ముళ్ళచెట్ల తొలగింపు పనులు ప్రారంభించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సూచనల మేరకు పమిడిపాడు మేజర్ కాలువ, దాని పరిధిలోని ఎనిమిది మైనర్ కాలువలపై ముళ్ళ చెట్ల తొలగింపు, పూడికతీత, కాలువ కట్టలపై గుంతల పూడ్చివేత పనులకు శ్రీకారం చుట్టారు. ఈ పనులపై ఐదు ప్రోక్లైన్లు నిరంతరం పని చేస్తున్నాయి. పనులను వాటర్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ కుక్కపల్లి ఆంజనేయులు, అధికారులు పర్యవేక్షిస్తున్నారు. గత ప్రభుత్వంలో సాగర్ నీటి కాలువలపై రూ.ఒక్క పని కూడా చేయకపోవడంతో మేజర్ కాలవలు, మైనర్ కాలవలు ముళ్ళ చెట్లతో నిండిపోయి ఉన్నాయి. నీటి సరఫరాకు ఆటంకంగా మారింది. కాలువగట్లకు గండ్లు పడటం, కాలువలో పూడిక పేరుకుపోయి నీటి పారుదలకు ఆటంకంగా మారింది. సాగర్ నీరు కొంత వృథాగా పోతుంది. కాలువ గట్లపై కనీసం సాగర్ అధికారుల కార్లు కూడా వెళ్లేందుకు వీలు లేకుండా ఉండేది. ఇలాంటి పరిస్థితుల్లో జంగిల్ క్లియరెన్స్ నిర్వహించి కాలువల్లో కూడిక తీయించి, కాలువ కట్టలపై గుంటలు పూడ్చే పనులు ప్రారంభించడంతో చుట్టుపక్కల గ్రామాల రైతులు, ప్రజలు మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు, చైర్మన్ కుక్కపల్లి ఆంజనేయులును అభినందిస్తున్నారు.

మేజర్ కాలువపై ముళ్ళ చెట్లు తొలగిస్తున్న దృశ్యం

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి - రేపల్లె

మండల ప్రజా పరిషత్ నందు రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఎపి ప్రకృతి వ్యవసాయం విభాగం సమావేశం సోమవారం నిర్వహించారు. ఎడిఎ ఆర్ విజయ బాబు మాట్లాడుతూ పశువులను వ్యవసాయంతో అనుసంధానం చేస్తూ రైతులు సొంత విత్తనాలు, దేశవాళీ విత్తనాలకు ప్రాధాన్య ఇవ్వాలని చెప్పారు. ప్రకృతి వ్యవసాయం చేయడం వలన పెట్టుబడులు తగ్గించుకొని నికరాదాయం పెంచుకోవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు వినియోగించడం వల్ల ఆరోగ్య పరిరక్షణ, భూసార పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణకు రైతులందరూ దోహదపడాలని కోరారు. ఉప్పాడి గ్రామ అభ్యుదయ రైతు శ్రీమన్నారాయణ ప్రకృతి వ్యవసాయంలో తన అనుభవాలు వివరించారు. కార్యక్రమంలో ఎన్ వరదానమ్మ, ఎ ప్రసాద్, పి వినయ్, విఎఎలు, యానిమేటర్లు పాల్గొన్నారు.

రిక్షా కార్మికుడు మృతి

ప్రజాశక్తి - బాపట్ల

షేక్ మస్తాన్ (45)

పట్టణంలోని సూర్యలంక రోడ్డు సన్ అండ్ సాండ్ వద్ద రిక్షా కార్మికుడు మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. పట్టణంలోని కూరగాయల మార్కెట్ ప్రాంతానికి చెందిన షేక్ మస్తాన్ (45) గత కొంత కాలంగా రిక్షా నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. 10 ఏళ్ల క్రితం అతని భార్య వదిలేసి వెళ్ళిపోయింది. అనారోగ్యంతో బాధపడుతూ మస్తాన్ మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. పోస్టుమార్టం అనంతరం వదిన వరసైన ఆయన అన్న భార్యకు మృతదేహాన్ని అప్పగించినట్లు తెలిపారు.

24న ఉమ్మడి బీచ్ కబడ్డీ జట్ల ఎంపిక

ప్రజాశక్తి - బాపట్ల

ఉమ్మడి గుంటూరు జిల్లా 12వ బీచ్ కబడ్డీ పురుషులు, మహిళల జట్ల ఎంపిక ఈనెల 24న స్థానిక మున్సిపల్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మంతెన సుబ్బరాజు సోమవారం తెలిపారు. ఎంపికలో పాల్గొనే ఆసక్తి కలిగిన క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకొని హాజరు కావాలని అన్నారు. ప్రతి సంవత్సరం బీచ్ కబడ్డీ పోటీలు రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు అంతర్ జిల్లాల పోటీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా తరఫున పాల్గొంటారని తెలిపారు.

నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

స్మార్ట్ మీటర్లు వద్దని నిరసన

ప్రజాశక్తి -నాగులుప్పలపాడు

స్మార్ట్ మీటర్లను రద్దుచేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఉప్పుగుండూరు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకుడు జె.జయంతి బాబు మాట్లాడుతూ అదానీ కంపెనీలకు లాభాలు చేకూర్చేందుకు కేంద్రప్రభుత్వం పూనుకుందన్నారు. అందులో భాగంగా చిన్నవ్యాపారులు చిన్నపరిశ్రమలు దెబ్బతీసే విదంగా స్మార్ట్ మీటర్లు బిగింపుకు పూనుకుందన్నారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసే వేలాది రూపాయలు కరెంట్ బిల్లులు వస్తాయన్నారు. అవి కట్టలేక పరిశ్రమలు, చిన్న వ్యాపార సంస్థలు, చిన్న రైస్ మిల్లుల యాజమానులు మూసివేయాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో స్మార్ట్ మీటర్లను అప్పట్లో ప్రతి పక్షంలో ఉన్న చంద్రబాబు నాయకుడు వ్యతిరేకించినట్లు తెలిపారు. లోకేష్ పాదయాత్ర సందర్భంగా స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగులగొట్టాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకమాట అధికారంలో ఉన్నప్పుడు మరో మాట చెప్పడం రాజకీయ పార్టీలకు అలవాటైందని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్ధానాన్ని నిలబెట్టు కోవాలన్నారు. స్మార్ట్ మీటర్లు బిగింపు నిర్ణయాన్ని విరమించు కోవాలన్నారు. మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండలకార్యదర్శి టి శ్రీకాంత్ , మాదాసు నాగేశ్వరరావు, పెంట్యాల శ్రీనివాసరావు, ఎన్.రామారావు, యు. వెంకటేశ్వర్లు, పాలపర్తి బాబు, పెంట్యాల శ్రీను, కమలాకర్ ,పిన్నింటి నాగేశ్వరరావు, జి.బసవపున్నయ్య, తెలగతోటి సుబ్బయ్య, పి.ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆదాయం కరెంట్ బిల్లుకే ..

పిన్నింటి నాగేశ్వరరావు, ప్రసన్న డాల్ మిల్లు ఉప్పగుండూరు

కరెంట్ బిల్లులు విపరీతంగా వస్తున్నాయి. దీంతో ఆదాయం బిల్లులకే సరిపోతున్నాయి. గతంలో కరెంటు బిల్లు రూ.3వేలు వచ్చేది. ప్రస్తుతం రూ. 21, 446 బిల్లు వచ్చింది. దీంతో ఏమి చేయాలో అర్థం కావడం లేదు. వచ్చిన ఆదాయమంతా కరెంట్ బిల్లులకే సరిపోతుంది.

జీవనం కష్టంగా ఉంది

పెంట్యాల శ్రీనివాసరావు

రోజంతా రెక్కాడితే గాని డొక్క నిండని పరిస్థితి మాంది. కొద్దిపాటి ఆదాయంతోనే కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాం. గతంలో కరెంట్ బిల్లు రూ.5వేలు బిల్లు వచ్చేది. ప్రస్తుతం స్మార్ట్ మీటర్ల కారణంగా రూ. 27,071 బిల్లు వచ్చింది. ఏమి చేయాలో అర్థం కావడం లేదు.

పొగాకు తగలబెట్టి నిరసన

ప్రజాశక్తి-ఇంకొల్లు

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నల్లబర్లీ కొనుగోలు చేయాలని వైసిపి పర్చూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గాదె మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పర్చూరు నియోజక వర్గంలోని నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేయాలని కోరూ రైతులతో కలిసి వైసిపి రైతు విభాగం ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు.స్థానిక స్థూపం సెంటర్‌లో పొగాకును తగలబెట్టి నిరసన తెలిపారు. అనంతరం ర్యాలీగా తహశీల్దారు కార్యాలయం వరకూ వెళ్లి కార్యాలయం ఉప తహశీల్దారు గీతారాణికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి భవనం శ్రీనివాసరెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు పఠాన్ కాశీ షావలి, జిల్లా అధికార ప్రతినిధి బండారు ప్రభాకర్ రావు, కారంచేడు ఇంకొల్లు యద్దనపూడి, మార్టూరు, చిన్నగంజాం మండలాల వైసిపి అధ్యక్షులు జువ్వ శివరాం ప్రసాద్, చిన్ని పూర్ణచంద్రరావు, రావూరి వేణు, నాగేశ్వర్ రెడ్డి జంపాని వీరయ్య, వైసిపి నాయకులు ఉప్పలపాటి అనీల్,నీరుకట్టు వాసు బాబు తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లులో నిరసన తెలుపుతున్న వైసిపి నాయకులు

ఒంగోలు సిటీ : పొగాకుకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని వైసిపి వైసిపి ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త చుండూరు రవిబాబు డిమాండ్ చేశారు. ఒంగోలు మండలం త్రోవగుంట-2 పొగాకు వేలం కేంద్రాన్ని వైసిపి నాయకులు, పొగాకు రైతులతో కలిసి సోమవారం సందర్శించారు. అనంతరం రవిబాబు మీడియాతో మాట ్లాడారు. ఈ ఏడాది కురిసిన అధిక వర్షాల కారణంగా రైతులు పలుమార్లు పొగ నాట్లు వేయాల్సి వచ్చిందన్నారు. దీంతో పెట్టుబడులు పెరిగినట్లు తెలిపారు. ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా అధిక మొత్తంలో పొగాకు సాగు చేసినందున గిట్టుబాటు ధర లభించడం లేదని అధికారులు రైతులను తప్పుదారి పట్టిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. బోర్డు అధికారులు, వ్యాపారులు కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. గతం కంటే ఈ ఏడాది 30 శాతం దిగుబడి తగ్గినట్లు తెలిపారు. గత సంవత్సరం మాదిరిగా ఈ ఏడాది కూడా మార్క్ఫెడ్ ను రంగంలోకి దించి పొగాకు రైతును ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గిట్టుబాటు ధర లభించేంత వరకు పొగాకు రైతు పక్షాన ఉండి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. అనంతరం టుబాకో బోర్డు రీజనల్ మేనేజర్ లక్ష్మణరావు, వేలం నిర్వాహణాధికారి జెజతులసితో చర్చించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేవిధంగా వ్యాపారులతో మాట్లా డాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం ఎంపిపి లంకపోతు అంజిరెడ్డి, మద్దిపాడు ఎంపిపి కోటిరెడ్డి, వైసిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొట్ల సుబ్బారావు, పోలవరపు శ్రీమన్నారాయణ, యర్రంనేని వెంకటశేషయ్య, పి. రాజీవ్,మన్నే శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఒంగోలులో మాట్లాడుతున్న చుండూరి రవిబాబు

ఇద్దరు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక

ప్రజాశక్తి- టంగుటూరు

స్థానిక వల్లూరు సమీపంలోని రైజ్ రైజ్ కష్ణ సాయి గ్రూప్ కళాశాలకు ఇద్దరు విద్యార్థులు గ్లెన్‌వుడ్ సిస్టమ్స్ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ శిద్దా హనుమంతరావు తెలిపారు. చెన్నైకి చెందిన గ్లెన్ వుడ్ సిస్టమ్స్ వారు రైజ్ కళాశాలలో సోమవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. తొలుత విద్యార్థులకు రాత పరీక్ష నిర్వహించారు. అందులో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు రెండవ రౌండ్‌కు ఎంపిక చేశారు. టెక్నికల్ టెస్ట్ నిర్వహించి అందులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు చివరగా హెచ్ఆర్ రౌండ్ నిర్వహించారు. అనంతరం ఇద్దరు విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేశారు. వారికి వార్షిక వేతనం 4,00,000 ఉంటుం దని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎవి. భాస్కర్ రావు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల గౌవర చైర్మన్ ఇస్కాల రంగమన్నార్,న కళాశాల ట్రెజరర్ శిద్దా భరత్, రాగ చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక, ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం, ప్లేసెమెంట్ ఆఫీసర్ రఘు బాబు అభినందించారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులలో అధ్యాపకులు

ప్రైవేట్ పాఠశాలల సమస్యలు పరిష్కరిస్తాం

ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విద్యా రంగ అభివద్ధిలో ప్రవేటు పాఠశాలలు కృషి ఎంతో అభినంద నీయమని, ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా పరిష్కరిస్తుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు తెలిపారు. ఎపి ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా జి. అజయ్ కుమార్ కార్యదర్శిగా అపెక్స్ విద్యా సంస్థల కరస్పాండెంట్ కె. శివకోటిరెడ్డి ఎన్‌టిఆర్ కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ విద్యారంగ అభివద్ధిలో ప్రైవేటు పాఠశాలలు కషి అభినందనీయమన్నారు. ఒంగోలు ఎంపీ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రథమ పీఠాన్ని వేసినట్లు తెలిపారు. అందులో భాగంగా విద్యా రంగ సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుంటుందని తెలిపారు. ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆర్కిట్స్ హైస్కూల్ కరస్పాండెంట్ గేరా అజయ్ కుమార్‌ను, జిల్లా కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేసిన అపెక్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ శివకోటిరెడ్డిను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సుబ్రహ్మణ్య రాజు, మాజీ అధ్యక్షుడు సుందర రామ్, రాష్ట్ర నాయకులు మాంటిసోరి ప్రకాష్, ఒంగోలు పట్టణ అధ్యక్షురాలు ఇవిఎస్. లక్ష్మి, ఐపిపి జాలిరెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు బొమ్మల శ్రీనివాసరావు, ఆత్మకూరి బ్రహ్మయ్య, శివప్రసాద్, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జనార్ధన్‌ను సన్మానిస్తున్న పాఠశాలల కరస్పాండెంట్లు

అర్జీలను పరిష్కరించాలి : ఎస్‌పి

ప్రజాశక్తి- బాపట్ల జిల్లా

వికలాంగులు, వద్ధులు, మహిళల ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతతో చట్ట పరిధిలో విచారించి పరిష్కరించాలని ఎస్‌పి డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 71 మంది తమ సమస్యలపై అర్జీలు అందజేశారు. ఎస్‌పి అర్జీదారుల సమస్యలను విన్నారు. అర్జీలను పరిశీలించి చట్ట పరిధిలో విచారించి త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎస్‌పి ఆదేశించారు. కర్లపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన కప్పల వెంకట సుజాత అంగవైకల్యంతో బాధపడుతూ నడవలేని స్థితిలోఉన్న తమ కుమారుడు యశ్వంత్ కుమార్‌ను ఆటోలో తీసుకొని పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చింది. ఈ విషయం గురించి తెలుసుకున్న ఎస్‌సి సహదయ భావనతో స్పందించి స్వయంగా కార్యాలయం బయటికి వచ్చి ఆటోలో ఉన్న యశ్వంత్‌తో మాట్లాడి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. చట్ట పరిధిలో వారి సమస్యను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి టిపి.విఠలేశ్వర్, సిసిఎస్ డిఎస్‌పి జగదీష్ నాయక్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధుడితో మాట్లాడుతున్న ఎస్‌పి